
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 17 జూలై 2024



## నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

3



# అద్భుతంగా.. ఆనాటి ఆలయం





- ఇక్కడ అన్నీ వింతలూ, విశేషాలే?
- పర్యాటకులను ఆకర్షిస్తున్న 11వ శతాబ్దం నాటి కల్యాణి చాళుక్యులు నిర్మించిన దేవస్థానం
- 16 కోణాలతో నక్షత్ర ఆకారంలో ఉండటం ఆలయం ప్రత్యేకత
- సూర్యకిరణాలు నేరుగా గర్భగుడిలో పడటం ఇక్కడి అద్భుతం

2

రాజులు పోయారు రాజ్యాలు పోయాయి. కానీ వారు నిర్మించిన కట్టడాలు మాత్రం చిరస్థాయిగా కొన్ని తరాల పాటు సజీవంగా ఉంటూ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అలాంటిదే ఇప్పుడు మనం తెలుసుకోబోయే ఆలయం స్టోరీ. ఆ దేవస్థానాన్ని 11వ శతాబ్దంలో కల్యాణి చాళుక్యులు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. దేవస్థానం మొత్తం 16 కోణాలతో నక్షత్ర ఆకారంలో ఉండటం ఇక్కడ ప్రత్యేకత.



# ప్రత్యేక ప్రాధాన్యతతో సీనియర్ సిటిజన్స్‌కు వైద్య సేవలు అందించాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు సీనియర్ సిటిజన్స్ కొరకు ప్రత్యేక క్లీనిక్
- సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల కోసం ప్రత్యేకంగా హెల్పర్ల ఏర్పాటు
- సీనియర్ సిటిజన్స్ వైద్య సేవలు విభాగాన్ని వినియోగించుకోవాలి
- జిల్లా ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్ వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

2

# డ్రం సీడర్స్‌తో వరి సాగు లాభదాయకం

కూసుమంచి మండలంలోని ఈశ్వరమాదారం రెవెన్యూ మద్దివారిగూడెం గ్రామంలో గుగులోతు రవీందర్ నాయక్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రం సీడర్ బాణోత్ నందా అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో నేరుగా వరి వెదజల్లే పద్ధతిని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు.



# అద్భుతంగా.. ఆనాటి ఆలయం

రాజులు పోయారు రాజ్యాలు పోయాయి. కానీ వారు నిర్మించిన కట్టడాలు మాత్రం చిరస్థాయిగా కొన్ని తరాల పాటు సజీవంగా ఉంటూ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అలాంటిదే ఇప్పుడు మనం తెలుసుకోబోయే ఆలయం స్టోరీ. ఆ దేవస్థానాన్ని 11వ శతాబ్దంలో కల్యాణి చాళుక్యులు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. దేవస్థానం మొత్తం 16 కోణాలతో నక్షత్ర ఆకారంలో ఉండటం ఇక్కడ ప్రత్యేకత.

ఆలయ ముఖద్వారమైన మాలతోరణానికి ఉన్న ఆరు రంధ్రాల నుంచి సూర్యకిరణాలు నేరుగా గర్భగుడిలో ఉన్న రామలింగంపై పడటం అద్భుత ఘట్టం. రామలింగేశ్వరునికి కావలిగా నందీశ్వరుడు ఉన్నాడని భక్తుల విశ్వాసం. పూర్వం "కిరియ కంది" గా పిలువబడే ఈ గ్రామం నందీశ్వరుడు కొలువుదీరడంతో నంది కంది అని పేరును మార్చుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

నక్షత్ర ఆకారపు దేవాలయం : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పరిధిలోని నందికంది గ్రామంలో 11వ శతాబ్దంలో ఆనాటి కల్యాణి చాళుక్యులు నిర్మించిన నక్షత్ర ఆకారపు దేవస్థానం నేటికీ చెక్కు చెదరలేదు. ఇక్కడ అడుగడుగునా ఆధ్యాత్మికంతోపాటు సైన్స్‌కూడా తారసపడుతోంది. దేవస్థానం ముఖద్వారానికి ఆరు రంధ్రాలతో మూలతోరణాన్ని నిర్మించారు. దీని ద్వారా గర్భగుడిలో ఉన్న లింగంపై నేరుగా సూర్యకిరణాలు పడుతున్నాయి. ఆనాటి కట్టడాలతో కూడిన రామలింగేశ్వర స్వామివారి దర్శనానికి హైదరాబాద్‌తోపాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు.

ఇక్కడ బసవన్న రంకె వేసాడంట : దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి భక్తితో కొలిస్తే కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఇక్కడ బసవన్నతోపాటు వివిధ ప్రాంతాల్లో చాళుక్యులు శాసనాలను వేయించారు. ఔరంగజేబు కాలంలో దేవాలయాన్ని ధ్వంసం చేయడానికి కొందరు యత్నించగా ఆలయం ముందు ఉన్న బసవన్న పెద్దగా రంకె వేయడంతో దుండగులు గర్భగుడిలోకి వెళ్లకుండా పారిపోయినట్లు శాసనాలు చెబుతున్నాయి. అప్పటి నుంచి "కిరియ కంది"గా ఉన్న గ్రామాన్ని 'నంది కంది'గా నామకరణం చేసుకున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ప్రతి ఏడాది వార్షికోత్సవాలు : కార్తిక పౌర్ణమి, శివరాత్రి వంటి పండుగల వేళ స్వామివారికి ప్రత్యేక పూజలు సహా ప్రతియేటా వార్షికోత్సవాలు జరుపుతున్నారు. దేవస్థానంలోని శిల్ప కళలు, అద్భుత కట్టడాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. ఇక్కడ గీతా పారాయణం చేసుకోవడం ఓ అద్భుత అవకాశంగా భక్తులు భావిస్తున్నారు. గ్రామం పేరు కూడా ఆనాటి ఆనవాళ్లకు అనుగుణంగా మార్చుకోవడం అనేది గ్రామస్థుల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీక నిలుస్తోంది.

## గ్రామ స్థాయి నాయకుల కృషి ఫలితమే

**హైదరాబాద్ :** గ్రామ స్థాయి నాయకుల కృషి ఫలితమే..నేడు రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ. మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.శుక్రవారం ఇందిరా భవన్ లో జరిగిన పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశం లో పాలోని ప్రసంగించారు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందంటే అది గ్రామ స్థాయి నాయకుల కృషి ఫలితమే.. అనుబంధ సంఘాల చైర్మన్ లలో చాలా మంది కార్పొరేషన్ చైర్మన్ లుగా చేసాము. సేవాదల్, ఆర్.జి.పీఆర్.ఎస్ లు రాహుల్ గాంధీకి చాలా ఇష్టం..ఇది రాజీవ్ గాంధీ కి గ్రామ పంచాయతీ లు అంటే ఇష్టం..73, 74 రాజ్యాంగ సవరణ తోనే గ్రామాలకు హక్కులు వచ్చాయి. ఇది రాజీవ్ గాంధీ గారి కృషి. పివి నరసింహ రావు వీటిని అమలు చేశారు.దీని వల్లనే పంచాయితీ లకు గౌరవం వచ్చిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ లను నిర్లక్ష్యం చేసింది. బిల్లులు ఇవ్వకపోవడంతో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు కులగణన చాలా ముఖ్యం. ఇది రాహుల్ గాంధీ ఆలోచన..దీని వల్లనే పేదలకు న్యాయం జరుగుతుంది. ఆదాని, అంబానిలను బీజేపీ పెంచి పోషిస్తుంది మన రాష్ట్రంలో కులగణన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం హర్షనీయం. రాజీవ్, రాహుల్, సోనియాగాంధీ లకు పదవుల మీద ఆశ లేదు.మోడీ కి ఫొటోల పిచ్చి..

# హైదరాబాద్‌లో ఊపిరి తీస్తున్న గాలి

**హైదరాబాద్ :** మహానగరంలో పొల్యూషన్‌తో మానవ మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. నగరంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా రోజురోజుకు వాహనాలు పెరుగుతున్నాయి. దీంతో పొల్యూషన్ అత్యధిక స్థాయిలో రికార్డు అవుతోంది. మరీ ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ వాహనాలు, డీజిల్ వాహనాల ద్వారా ఎక్కువగా కాలుష్యం నమోదవుతోంది. పొల్యూషన్ కారణంగా శ్వాసకోస ఇబ్బందులతో మృతుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. నగరంలో వాయు కాలుష్యం కారణంగా గత 10 ఏళ్లలో 6వేల మందికి పైగా చనిపోయారని గణాంకాలు చెబుతున్నాయి. రీసెంట్‌గా ప్రముఖ ఆరోగ్య జర్నల్ ది లాన్సెట్ ప్లానెట్ విడుదల చేసిన రిపోర్ట్ ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. లాస్ట్ ఇయర్ 2023లోనే కాలుష్యంతో 1,597మంది మరణించినట్లు లాన్సెట్ లెక్కలు చెబుతున్నాయి.తెలంగాణలో రవాణా శాఖ లెక్కల ప్రకారం 2024 మే 31 నాటికి మొత్తం వాహనాలు ఒక కోటి 65 లక్షల 65 వేల 130 వాహనాలు ఉన్నట్లు రవాణాశాఖ చెబుతోంది. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే సుమారు 80 లక్షలకు పైన వాహనాలు తిరుగుతున్నట్లు అధికారుల లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. వాటి నుంచి రోజుకు 1500 టన్నులకు పైగా కాలుష్యకారకాలు విడుదలవుతున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. దీంతో చర్యలు చేపట్టింది ప్రభుత్వం.కాలుష్యాన్ని నియంత్రించేందుకు 15 ఏళ్ల దాటిన వాహనాలను స్వచ్ఛందంగా స్క్రాప్‌కు తరలించాలని సూచిస్తున్నారు రవాణా శాఖ అధికారులు. హైదరాబాద్ నగరంలో ఢిల్లీ తరహా కాలుష్య పరిస్థితులు రావొద్దనే ముందస్తు చర్యలు చేపడుతున్నారు. భవిష్యత్తు తరాల దృష్ట్యా ఈవీ కొత్త పాలసీని తీసుకొచ్చింది ప్రభుత్వం. అత్యధిక స్థాయిలో ఈవీ రాయితీ ఇస్తోంది. రోడ్డు, రిజిస్ట్రేషన్ ట్యాక్స్ లో 100శాతం మినహాయింపులు ప్రకటించింది. అంతేకాకుండా చార్జింగ్ స్టేషన్లు మెరుగుపరచడానికి చర్యలకు చేపట్టింది. రాష్ట్రంలో కొత్తగా 6వేల ఎలక్ట్రిక్ వాహన చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ దిశగా తెలంగాణ రెడ్‌కో కసరత్తు వేగవంతం చేసింది. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడకం పెరుగుతోంది. దాదాపుగా ఇప్పటివరకు 1 లక్షా70వేల ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్ట్రేషన్ పూర్తయ్యాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎక్కువగా టూ, త్రీ, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేసేందుకు ప్రజలు ఇంట్రెస్ట్ చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో.. హైదరాబాద్లో వాయు కాలుష్యం కొంత మేర తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కొత్తగా వెహికల్ కొనాలని ఆలోచన ఉన్నవారు ఈవీ వైపు మొగ్గుచూపాలని సూచిస్తున్నారు అధికారులు.



సనత్ నగర్ ప్రాంతం... మహానరకం

స్వచ్ఛమైన వాతావరణంలో, గాలిలో సూక్ష్మ ధూళి కణాల స్థాయి క్యూబిక్ మీటర్‌కు 50 మైక్రోగ్రాముల లోపు ఉండాల్సి ఉండగా సనత్ నగర్ పారిశ్రామిక ప్రాంతంలో 255 నుంచి 300 మైక్రోగ్రాములుగా నమోదవుతుంది. దీంతో ఈ ప్రాంతంలో ఎక్కువ మంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదుర్కొనే అవకాశం ఉన్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాలు చెబుతున్నాయి. సనత్ నగర్ ఏరియాలలో ఈ నెల 22, 23, 24, 25 తేదీల్లో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి చేరింది. ఆ తేదీల్లో 254, 253, 274, 298 గా నమోదైంది. మరో వైపు సిటీలోని ఇతర ప్రాంతాల్లోనూ ఎయిర్ క్వాలిటీ పడిపోతుంది. కొన్ని ఏరియాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మోడరేట్‌గా నమోదవుతున్నది. వాస్తవానికి గాలివాటాన్ని బట్టి గాలి నాణ్యత పెరగడం, తగ్గడం ఉంటుంది. ఒకచోట నమోదయ్యే వాల్యూస్ ఆ ప్రాంత చుట్టుపక్కల నాణ్యతను కూడా సూచిస్తాయి. ఈ లెక్కన నగరంలో చలికాలం గాలి నాణ్యత సరిగ్గా ఉండడం లేదని చెప్పవచ్చు.మరోవైపు బొల్లారం పారిశ్రామిక వాడలో 118, హెచ్‌సీయూ ప్రాంతంలో 128, పటాన్ చెరువులో 151, పాశమైలారంలో 126, సోమాజిగూడలో 121, జూపార్కు వద్ద 102 మైక్రో గ్రాములు ఉంటున్నట్లు అధికారిక లెక్కలు చెపుతున్నాయి.కాలుష్యాన్ని నివారించేందుకు నగరం లోపల, వెలుపల ఉన్న పరిశ్రమలతో వాయు కాలుష్యానికి సంబంధించిన పర్యావరణానికి అనుకూలమైన టెక్నాలజీని ఉపయోగించాలి. సోలార్, విండ్ పవర్ వంటి పునరుత్పత్తి వనరులను ప్రోత్సహించాలి. ప్రతి సంవత్సరం వాయు కాలుష్యాన్ని నివారించేందుకు వీలవుతుందని వాతావరణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు చెబుతున్నారు. కాలం చెల్లిన పాత వాహనాలకు రహదారిపై తిరగకుండా చూడడం, కొత్త వాహనాలకు ఎమిషన్ ప్రమాణాలను కఠినంగా అమలు చేయడం అవసరమని పీసీబీ స్పష్టం చేసింది. నగరంలో మొక్కలు నాటడం, పచ్చని ప్రదేశాలను పెంపొందించడం ద్వారా వాయు నాణ్యత మెరుగుపరవచ్చని తెలిపింది. ప్రజలకు వాయు కాలుష్యం వల్ల జరిగే హాని, దాని ప్రభావాలు, నివారణ మార్గాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించింది. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని పీసీబీ హెచ్చరిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని, పాత పరిశ్రమలను ఆధునికీకరించి కాలుష్యాన్ని తగ్గించడానికి మార్పులు చేయాలని సూచించింది.. పొల్యూషన్లో కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్ వంటివి ఉంటాయి. పార్టీ ప్లేట్ మేటర్స్ పీలుస్తున్నప్పుడు అప్పర్ రెసిపీలో ఫిల్టర్ అవుతుంటాయి. వింటర్ సీజన్లో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దాంతో కార్బన్ డయాక్సైడ్ ఒకే దగ్గర కాన్సన్ట్రేట్ అవుతూ ఉంటుంది. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ గాని, రెగ్యులర్‌గా డ్రైవింగ్ చేసేవారు కానీ, రోడ్డుపై వీధి వ్యాపారాలు చేసేవారు కానీ పొల్యూషన్ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. వారు ఎక్కువగా జాగ్రత్తగా ఉండటం మంచిదని" డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు.ఎక్కువగా పొల్యూషన్ బారిన పడే వారికి ఎలర్జిక్ రైనాయిటీస్ అనే ఒక జబ్బు ఎక్కువగా వస్తూ ఉంటుంది. తుమ్ములు రావడం, ముక్కు కారడం, ముక్కులు బ్లాక్ కావడం లాంటి సింటమ్స్ ఉంటాయి. ఒకసారి ఎక్కువ రోజులు ఉండటం వల్ల వేరే ఇబ్బందులు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. లంగ్స్‌లో బ్లాక్ ఐటీస్ అనేది కూడా వస్తుంది. ఆ తర్వాత ఊపిరితిత్తులలో నిమోనియాగాని, సీఓపీడీ గాని వచ్చే అవకాశాలు ఉన్నాయి. తేమ ఎక్కువగా ఉండటం వల్ల చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ చలికాలం బ్యాక్టీరియా ఎక్కువగా గాల్లో తేలాడుతూ ఉంటుంది ఆ సమయంలో ఆ గాలి పీల్చడం వల్ల ఇన్ఫెక్షన్లు ఆల్రెడీ జబ్బు ఉన్న వాళ్లపై ఎక్కువ ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. చిన్నపిల్లలలో ఎక్కువగా వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. పిల్లలకు ఎలర్జీ ప్రాబ్లమ్‌లు కూడా ఎక్కువగా ఈ మధ్య వస్తున్నాయి. పిల్లలలో ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉండటంలో ఎక్కువ శాతం ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మోనాలజీ డిసీజ్ ఎక్కువగా స్మోకింగ్ చేసే వాళ్ళకి వస్తుంది. స్మోకింగ్ చేస్తూ ఇటువంటి పొల్యూషన్ ఎక్కువైనప్పుడు ఆ ప్రాబ్లం ఇంకా ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. పొల్యూషన్ వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. తప్పకుండా కంటిన్యూగా ఎక్స్పోజింగ్ అయ్యే వాళ్ళు మాస్క్ ఖచ్చితంగా ధరించాలని డాక్టర్ ప్రమోద్ కుమార్ సూచించారు.

# అయినంపూడి భారతిని పరామర్శించిన ఎమ్మెల్యే...మట్టా

సత్తుపల్లి నవంబర్29 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల అయినంపూడి సంజీవరావు వారి సతీమణి భారతి ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకొన్నారు. శుక్రవారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయం లో జాగ్రత్తగా ఉండాలని,పలు సూచనలు, సలహాలు తెలియజేశారు.ఆమె వెంట వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు,నాగు, ప్రభాకర్, సత్యనారాయణరెడ్డి,కాసిన వెంకటేశ్వరరావు,కాల్నేని సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# డ్రం సీడర్స్ తో వరి సాగు లాభదాయకం







**-కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి. రామడుగు వాణి**

పాలేరు నవంబర్29 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలోని ఈశ్వరమాదారం రెవెన్యూ మద్దివారిగూడెం గ్రామంలో గుగులోతు రవీందర్ నాయక్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రం సీడర్ బాణోత్ నందా అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో నేరుగా వరి వెదజల్లే పద్ధతిని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యాసంగిలో నేరుగా విత్తే పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు పద్ధతులను అవలంబించడం శ్రేయస్కరిమని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని సుమారు ఎకరానికి రూపాయలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని, కూలీల కొరత సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవీందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే లక్ష్యం

**-కర్షకుని కష్టాలు తుమ్మలకు తెలుసు**

**-సీఎం చిత్రపటానికి పాలాభిషేకాలతో వెల్లువెత్తుతున్న అభినందనలు**

**-పసుమర్తి చందర్ రావు - ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

కల్లూరు నవంబర్ 29(ప్రజా జ్యోతి):

గత ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేక తరుగు పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టేవారని,ధాన్యం డబ్బులకు నెలలు పొడవునా తిరగాల్సి వచ్చేదని,ఇప్పుడు రైతులకు ఆ పరిస్థితి లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి రైతులు జీవితాల్లో ఆనందం చూశారని ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు అన్నారు.శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఆయన స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో రైతులు పండించిన పంటలో ప్రతి గింజను ఈ ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా ఐకెపి సెంటర్ లు, డిసిఎంఎస్ ద్వారా, సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుకు మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని,ఆన్లైన్ చేసిన 48 గంటల్లో డబ్బులు వారి ఖాతాలలో జమవుతున్నాయని అన్నారు.గతంలో ఈ మండలంలో డిసిఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేవని,ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని మండలంలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేశారని అన్నారు.ఇది రైతు ప్రభుత్వం అని వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్వతహాగా రైతు కుటుంబం నుండి వచ్చినవారు కనుక కర్షకుని కష్టసుఖాలు ఆయనకు తెలుసని వారి క్షేమాభివృద్ధి కోసం ఆయన పరితపించేవాడని అన్నారు.ఈ ప్రాంతంలో పామాయిల్ పంటల కోసం రైతును



ఆదుకునేందుకు విశేషమైన కృషి చేస్తున్నట్లు తెలిపారు.రైతును రాజుని చేయాలనే సంకల్పంతో జిల్లాలో ఉన్న మంత్రులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకమైన చొరవ చూపించడం జరుగుతుందని తెలిపారు.రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే ఓర్వలేక కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,రైతుల మొహాల్లో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ఎక్కడ చూసినా రైతుల ఖాతాల్లో బోనస్ జమవడంతో ఆనందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. మండలంలో ఇప్పటికే కోట్ల రూపాయలుపైనే బోనస్ రైతుల ఖాతాలలో జమ అయినట్లు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మధిరలో దొంగలు బాబాయ్ దొంగలు

**-నిన్న పట్టపగలు మూడు గృహాల్లో దొంగతనానికి ప్రయత్నం చేసిన దొంగ**

**-ఆత్కూర్లో లక్షన్నర చోరీ**





మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

మడుపల్లి లో రెండు లక్షల విలువ చేసే బంగారం,రూ 30 వేల రూపాయలు చోరీ..!మదిర టౌన్ లో ఆర్టీసీ డిపో వెనక గల శ్రీనగర్ కాలనీలో రెండు ఇళ్లల్లో చోరీ కి యత్నం..!! సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాలు షిఫ్ట్ కార్ లో చోరీ చేసేందుకు వచ్చిన దొంగ మధిరలో పట్టపగలు దొంగలు బీభత్సం సృష్టించారు. నిన్న ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పలు గృహాల్లో చోరీ చేసేందుకు ప్రయత్నం చేశారు. ఈ విషయం సీసీ కెమెరాలు నమోదయింది. ఉదయం 11 గంటలకు మధిర శ్రీ నగర్ కాలనీలో రెండు ఇళ్లల్లో చోరీకి ప్రయత్నం చేశారు. ఆ తర్వాత ఆత్కూర్లో ఒక ఇంట్లో చొరబడి లక్షన్నర చోరీ చేశారు. ఆ తర్వాత మడుపల్లి లో వేమిరెడ్డి నారాయణరెడ్డి ఇంట్లో త్వరపడి రెండు లక్షల రూపాయలు విలువ చేసే బంగారం 30000 రూపాయలు నగదు చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు

# పాములేరులో నారాయణ కళాశాల విద్యార్థులు






సత్తుపల్లి నవంబర్29 ప్రజా జ్యోతి.

పిల్లలకు చదువుతోపాటు ఆటవిడుపు లాంటి కార్యక్రమాలు అవసరమని కళాశాల చైర్మన్ నల్లాని చక్రవర్తుల రామకృష్ణ ఆచార్య అన్నారు. శుక్రవారం శ్రీ నారాయణ కళాశాలలో విద్యార్థుల 140 విద్యార్థినీ,విద్యార్థులు, 40మంది అధ్యాపకులచే ఆంధ్రప్రదేశ్ లోని పాములేరులో సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలు ఆడి, పాటలు పాడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానంతో పాటు వినోదాన్ని,కూడా ఇచ్చేటట్లుగా,ఇలాంటి కార్యక్రమాలు చేస్తే పిల్లలకు రిలాక్స్ కు ఎంత అవసరమని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో ఎవరు ఇంతవరకు సాహసం చేసి విజ్ఞాన యాత్ర విజయవంతం చేసినవాళ్లు లేరని, ఒక్క నారాయణ కాలేజీ తోనే సాధ్యమైంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వనమారెడ్డి మధుసూదన్ రెడ్డి,ప్రిన్సిపాల్ రాజాకృష్ణ, కృష్ణారెడ్డి,నవ కుమార్, నాగరాజు,మోహన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నష్ట పరిహారం అందజేసిన ట్రాన్స్ కో ఎ.డి ప్రసాద్ బాబు

-చనిపోయిన గేదలకు నష్టపరిహారం.



సత్తుపల్లి నవంబర్29 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని యాతాలకుంట గ్రామంలో మే నెలలో విద్యుత్ షాక్ తో 7 గేదెలు మృతి చెందినవి. వీటిలో పల్లె ఎల్లయ్య 2 గేదెలు కాగా,దోరేపల్లి శ్రీను 5 గేదెలు వుండటం తో వీటికి ఒక్కో గీదకు 40వేలు రూపాయల చొప్పున, శుక్రవారం స్థానిక ఏడి కార్యాలయంలో 2.8 లక్షల చెక్కులను గేదెల యజమానులైన వారికి ప్రసాద్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె రామకృష్ణ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

-పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. వీరస్వామి

పాలేరు నవంబర్29 ప్రజా జ్యోతి

చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ కల్పిస్తున్నదని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కూసుమంచి ఉన్నత పాఠశాల ఆర్ వీరాస్వామి ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ వివిధ కారణాలు వలన టెన్త్, ఇంటర్మీడియట్లో చదువు ఆపేసిన వారు మళ్లీ చదువు కొనసాగించడానికి చక్కటి అవకాశమన్నారు. డిసెంబర్ 2వ తేది నుండి 11వరకు అడ్మిషన్? పొందవచ్చాన్నారు. పదో తరగతి చదువుకునే వారు టీసీ, బర్త్, క్యాస్ట్ , ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, ఇంటర్ చదువుకునేవారు పదోతరగతి మార్కుల పట్టిక, కులం, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో కూసుమంచి ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని, ఉన్నత చదువులు, పదోన్నతులు, ఉద్యోగాలకు కూడా అర్హత ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు కూసుమంచి సెంటర్? కో ఆర్డినేటర్? డాఎంటీ శోభన్? బాబు 9948597174 నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

## ఏసిపి ని కలిసిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్



సత్తుపల్లి నవంబర్29 ప్రజా జ్యోతి.

కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు ను వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి తీసుకున్న తొలిసారి ఆయనను కలిసి ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. చైర్మన్ ఏసిపి నీ శాలువా తో సన్మానించారు.

# ప్రత్యేక ప్రాధాన్యతతో సీనియర్ సిటిజన్స్‌కు వైద్య సేవలు అందించాలి







-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు సీనియర్ సిటిజన్స్ కొరకు ప్రత్యేక క్లీనిక్

-సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల కోసం ప్రత్యేకంగా హెల్పర్ల ఏర్పాటు

-సీనియర్ సిటిజన్స్ వైద్య సేవలు విభాగాన్ని వినియోగించుకోవాలి

-జిల్లా ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్ వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సీనియర్ సిటిజన్స్ కు జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక ప్రాధాన్యతతో ఒకేచోట వివిధ వైద్య సేవలు అందించాలని

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ ల కొరకు ప్రత్యేక వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, ఆసుపత్రిలో వివిధ విభాగాల ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు.

సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగంలో అందించే సేవలు, అక్కడ ఉన్న వసతులు మొదలగు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి వైద్యం చేయించుకొని వెళ్ళే వరకు పాటించాల్సిన పద్దతుల గురించి కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వివిధ రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇంకా ఏం వసతులు కావాలి వంటి అంశాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రదర్శించిన బోర్డు లోని మెడిసిన్ వివరాలను మెడిసిన్ డిస్పెన్సరీలోకి వెళ్లి బోర్డుపై ఉన్న మందులు ఉన్నాయో లేదో స్టాక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆసుపత్రికి వచ్చే వయో వృద్ధులకు సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగం ద్వారా సంపూర్ణ సేవలు అందించాలని, ఇక్కడ వృద్దుల కోసం హెల్పర్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలోని సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల విభాగంలో ప్రత్యేకంగా ఓపి నిర్వహించడం జరుగుతుందని, దీనిని అవసరమైన వృద్ధులు వినియోగించు కోవాలని కలెక్టర్ తెలిపారు. సీనియర్ సిటిజన్ వైద్య సేవల కోసం వస్తే మన కుటుంబ సభ్యులు వచ్చినట్లు భావించి చికిత్స అందించాలని, సీనియర్ సిటిజన్స్ విభాగంలో స్టూలు కాకుండా కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష గది వద్దనే టెస్టులు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని, వృద్ధులను ఆసుపత్రిలో అటు, ఇటు తిప్పకుండా ఒకే దగ్గర సేవలు అందే విధంగా చూడాలని అన్నారు. ప్రతి ఓపి రూమ్ వద్ద వైద్యులు ఏ సమయంలో అందుబాటులో ఉంటారో తెలుపుతూ స్పష్టంగా బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన సిబ్బంది ఔట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్మెంట్ చేయాల్సి ఉన్న జాబితా వివరాలతో కూడిన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఫార్మసీ ఇంటర్న్ షిప్ క్రింద విధులు నిర్వహించే విద్యార్థులకు కూడా బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని, ఇంటర్న్ షిప్ సమయంలో విధులకు హాజరు కాకపోతే భవిష్యత్తులో విధులు ఎలా నిర్వహిస్తారని, రాని ఫార్మసీ స్టూడెంట్ ల పై కళాశాల ప్రిన్సిపల్ కు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి నలుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కేటాయిస్తామని, అత్యధికంగా అవసరమున్న చోట వీరి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో ఎక్కడపడితే అక్కడ ఉన్న గోడ ప్రతులను తొలగించి, ఎంట్రన్స్ లోపల ఒకే దగ్గర కనపడే విధంగా అంటించాలని అన్నారు. ఆసుపత్రిలో లైటింగ్ మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర, ఫార్మసిస్ట్ గ్రేడ్ -2 డిస్పెన్సరీ సోమ్లా నాయక్, సూపర్వైజర్ పద్మావతి, డా. సతీష్, డ్యూటీ డాక్టర్ లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

-అధైర్య పడకండి అండగా ఉంటామన్న పాస్టర్ ఏనోష్ కుమార్

కల్లూరు నవంబర్ 29(ప్రజా జ్యోతి) :

పట్టణ కేంద్రం గోపాలకుంటలో నివాసం ఉంటున్న మోదుగు వెంకటేశ్వర్లు(టైసన్) ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న మిత్రుడు సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ కార్యదర్శి ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ శుక్రవారం వారి నివాస గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఐదు వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎఐసిసి జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఖమ్మంపాటి



మల్లేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి జానపాటి రోజ్ వేణు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాళ్లూరి సుమన్ లు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**-తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి**
**-ఇందిరా మహిళా శక్తి యూనిట్ లు లాభ సాటిగా నడిచేలా చర్యలు**
**-కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్**







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద నాణ్యమైన ఆహారం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. కామేపల్లి మండలంలోని ముచ్చెర్ల, కొత్తలింగాల గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసిన నూడుల్స్ తయారీ, పౌల్ట్రీ, పండ్లకు సంబంధించిన మొదలగు యూనిట్లు, సింగరేణి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద గ్రామాలలో ఏర్పాటు చేసిన వ్యాపార యూనిట్లు లాభసాటిగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు తయారు చేసే నూడుల్స్, పౌల్ట్రీ మొదలగు అంశాలకు మంచి మార్కెట్ ఉండే విధంగా చూడాలని అన్నారు. సింగరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం స్వీకరించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం క్రింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదనీ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంద శాతం కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ పంట లాభదాయాకం



**-యం.వి.మధుసూదన్ జిల్లా ఉద్యన,పట్టు పరిశ్రమలశాఖ అదికారి**



**కల్లూరు నవంబర్ 29(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలో పలు పామాయిలు తోటలను జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల శాఖ అధికారి యం.వి.మధుసూదన్ పరిశీలించారు.శుక్రవారం నియోజకవర్గం పరిధిలో కల్లూరు మండలంలో కోర్లగూడెం,పేరువంచ, పెనుబల్లి మండలంలో కారాయిగూడెం,మండాల పాడు గ్రామాలలో పామాయిలు,మిరప తోటల లో డ్రిప్ పరికరాలు అమర్చుకున్న ఫీల్డ్ లను, పామాయిలు మొక్కలు తోటలను పరిశీలించి రైతులకు పలు చూచనలు తెలిపారు.రైతులకు మొక్కల పోషణ విధానంగురించి రైతులకు పలు సూచనలు వివరించి లాభదాయకమైన విష్యాలు పైన అవగహన కలిపించారు.వ్యవసాయ రంగంలో ఆయిల్ పామ్ పంట సాగు ఏంతో లాభదాయాకం పంటపూర్తిగా దిగుబడి దశకు వస్తే సంవత్సరానికి ఒక ఎకరాకు లక్ష వరకు ఆదాయం వస్తుందని రైతు ఆర్థిక పరిపుష్టి పొందే అవకాశం ఎక్కువగా ఉందని చెప్పారు.పంటను సాగుచేసే రైతులు ఎప్పటికప్పుడు అధికారులు చూచనలు సలహాలు తీసుకోని పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు.రైతులకు పూర్తి స్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో పామాయిలు విస్తరణ అధికారిణి టి.నాగలక్ష్మి,డ్రిప్ ఇరిగేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్, రైతులు చింతనిప్పు సత్యనారాయణ, చిత్తూలూరి శ్రీకాంత్,అనుమోలు మురళి,బోలె ముత్తయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట




**మధిర ఆర్ సి ప్రజా జ్యోతి**

మధిర రూరల్ సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు సిద్ధినేనిగూడెం గ్రామంలో రైతులకు విద్యుత్ వినియోగించు సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, అదేవిధంగా మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని, వ్యవసాయ ట్రాన్స్ఫార్మరముల కాల పరిమితి పెరిగేలా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేస్తూ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సెక్షన్ ఏ ఈ ఎస్ మైథిలి, ఎస్ ఎల్ ఐ పరిమి సత్యనారాయణ, , ఏఎల్ఎంలు బాబు సాహెబ్, నాగరాజు, కృష్ణ మరియు సూరంశెట్టి నాగభూషణం తో పాటు సిద్ధినేనిగూడెం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**కారేపల్లి, నవంబర్ 29,ప్రజా జ్యోతి:**

సింగరేణి మండలంలో ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ శుక్రవారం ఆకస్మిక పర్యటన చేశారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.స్ హై స్కూల్ ను సందర్శించారు.హైస్కూల్ ఇంచార్జ్ హెడ్మాస్టర్ శ్యామ్ తో ముచ్చటించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదులను తనిఖీ చేసి,స్టోర్ రూమ్ లోని సామాన్లను పరిశీలించారు.నాణ్యత గల వంట నూనెలను మాత్రమే వాడాలని సిబ్బందితో అన్నారు.పాఠశాలలో ఫుడ్ కమిటీని ఏర్పాటు చేశారా,ఎంతమంది సభ్యులు కమిటీలో ఉన్నారని ఆరా తీశారు.అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా పిల్లలతో ముచ్చటిస్తూ..భోజనం ఎలా ఉంది,సరిపడా భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మూత్రశాలలు ఇబ్బందికరంగా ఉందని అదనపు కలెక్టర్ తోవిద్యార్థులు తెలపడంతో మరుగుదొడ్లను పరిశీలించారు.మరుగుదొడ్లను శుభ్రపరుస్తున్నారా లేదా అని స్కావెంజర్ ని ప్రశ్నించగా బాలికలవి ప్రతిరోజు శుభ్రపరుస్తున్నానని, బాలురవి వారానికి ఒకసారి శుభ్రపరుస్తానని తెలపడంతో కలెక్టర్ శ్రీజ స్కావెంజర్ పై అసహనం వ్యక్తం చేశారు.మరుగుదొడ్ల శుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించిన స్కావెంజర్ను తొలగించాలని మండల విద్యాశాఖ అధికారి జయరాజుకు సూచించారు.విధుల పట్ల,పరిసరాల శుభ్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ శ్రీజ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.సురేందర్,ఎంపీఓ.రవీంద్ర ప్రసాద్డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మి, తదితర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ను ఆకస్మిక తనిఖీ చేసినఎమ్మెల్యే

-నాన్ టెక్నికల్ ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి.





సత్తుపల్లి నవంబర్29 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామం లో నిర్మించిన మెగా ఫుడ్ పార్క్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పార్కు మొత్తం కలియ తిరిగి,ఎన్ని కంపెనీలు,ఏమేమి పనులు చేస్తున్నాయి,ఫుడ్ క్వాలిటీ ఎలా ఉంది అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. ఫుడ్ పార్క్ మేనేజర్ మహేశ్వర్ తో కూర్చొని ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయి,లోకల్ వాళ్లకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు, ల్యాండ్ లుజర్స్ ఏమైనా ఉద్యోగాలు ఇచ్చారా,అని ఎంక్వయిరీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అయిన జలగం వెంకట్రావు,సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించామని, కానీ గత పది సంవత్సరాలు హయాంలో టిఆర్ఎస్ ప్రభుత్వం లో నత్త నడకగా నడవటంతో కుంటుపడింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఫుడ్ పార్క్ ప్రారంభమైంది. దీనిలో నాన్ టెక్నికల్ పోస్టులు స్థానికులకే ఇవ్వాలని, భూములు కోల్పోయిన వారికి ఉపాది అవకాశం కచ్చితంగా చూపించాలని కోరారు. స్థానికులకు ఉద్యోగాలు చూపిస్తే ఉపాధికి డొకా ఉండదని, వాళ్ల జీవనాధారం భూమిని త్యాగం చేశారు కాబట్టి వాళ్లకే ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, కొప్పుల నరేందర్ రెడ్డి,మట్టా చెన్నారావు,దీపక్, చల్లారి వెంకటేశ్వరరావ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్,రఫీ,వంగారి రాకేష్,మట్టా యువసేన సభ్యులు ఉన్నారు.

## రాజ్యాంగ హక్కులకై పోరాటం

-పప్పుల నిర్మల.

కారేపల్లి, నవంబర్ 29, ప్రజా జ్యోతి:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలల రాజ్యాంగ హక్కులకై పోరాటం తప్పదనిసింగరేణి మండల మాల మహానాడు నాయకురాలు పప్పుల నిర్మల అన్నారు. శుక్రవారం కారేపల్లి లో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో మాలలు లేరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, 30 లక్షల మంది తెలంగాణలో ఉన్న విషయాన్ని గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో భాగంగా డిసెంబర్ ఒకటో తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ మాలల సింహగర్జనకు తరలిరావాలన్నారు. మాలల ఐక్యతను ఢిల్లీ వరకు వినబడే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాజ్యాంగపరంగా ఎస్సీ లో అధిక జనాభా కలిగిన మాలలకు రావలసిన రిజర్వేషన్లు వర్గీకరణతో హరించుకు పోతాయి అన్నారు. వీటన్నింటినీ ఎదుర్కోవడానికి పోరాటమే మార్గమని, రాజ్యాంగపరంగా పోరాడేందుకు ముందుకు రావాలన్నారు.

## గణితంలో ప్రతిభ చూపే విద్యార్థి అన్నిరంగాల్లో ముందు ఉంటాడు

- మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్

-విజయవంతంగా ముగిసిన మాథ్స్ టాలెంట్ టెస్ట్

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి




మధిర మండల స్థాయిలో 10వ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం మధ్యాహ్నం మధిర మెయిన్ రోడ్ లోని టీవీఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా ముగిసిందని టీఎంఎఫ్ మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఊట్ల శంకర్ రావు, షేక్ చాంద్ పాషా లు, టాలెంట్ టెస్ట్ కన్వీనర్ పోలె సుధాకర్ తెలిపారు. గణిత టాలెంట్ టెస్ట్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి గణితంపై మక్కువ పెంచుకొని అభ్యాసం చేస్తే భవిష్యత్తు అంతా విజయాల బాట పట్టవచ్చని పేర్కొన్నారు. అనంతరం టాలెంట్ టెస్ట్ కన్వీనర్ సుధాకర్ మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ విజయవంతం చేసిన గణిత ఉపాధ్యాయులకు, పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ కు ప్రత్యేక అబ్జర్వర్ గా విచ్చేసిన మాటూరు ఆంగ్ల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎటువంటి లోటుపాటు లేకుండా విజయవంతంగా ముగిసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎం ఎఫ్ మధిర మండల యూనిట్ సభ్యులు బుస్సా కోటేశ్వరరావు,ఊట్ల శంకర్ రావు, షేక్ చాంద్ పాషా, అహ్మద్ ఖాన్, ప్రమీల తదితరుల పర్యవేక్షణలో విజవంతంగా ముగిసింది.విజేతలకు షీల్డ్ లను దెందుకూరు గణిత ఉపాధ్యాయులు షేక్ చాంద్ పాషా అందించగా పాల్గొన్న ఉపాధ్యాయులకు అల్పాహారాన్ని మడుపల్లి గణిత ఉపాధ్యాయులు బుస్సా కోటేశ్వరరావు అందించడం జరిగింది. టాలెంట్ టెస్ట్ విజేతల వివరాలు ప్రభుత్వ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం విభాగంలో

ప్రథమ స్థానం - ఎం ఉదయ్ చరణ్, జి హెచ్ ఎస్ సిరిపురం

ద్వితీయ స్థానం - ఎ షైనీ , జడ్ పి హెచ్ ఎస్ నిదానపురం

కన్సోలేషన్ - డి అఖిల్, జడ్ పి హెచ్ ఎస్ మడుపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం విభాగంలో

ప్రథమ స్థానం - పి బాలాజీ, జడ్ పి హెచ్ ఎస్ మహాదేవపురం

ద్వితీయ స్థానం - ఎన్ రమ్య, జడ్ పి హెచ్ ఎస్ మడుపల్లి

కన్సోలేషన్ - కె హర్షిత్ గురుకుల పాఠశాలల విభాగంలో

ప్రథమ స్థానం - ఎస్ ఉత్తేజ్ ఎం జె పి బిసి గురుకుల కృష్ణాపురం

ద్వితీయ స్థానం - జి అరుణ్ కుమార్ ఎం జె పి బిసి గురుకుల , కృష్ణాపురం ఈ కార్యక్రమలో పాల్గొన్న వివిధ పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఆవుల రాంబాబు, ఎం వెంకటకృష్ణ, డి ప్రభాకర్, రామకృష్ణ,కె సురేష్,ఎం విజయ్ కుమార్, కృష్ణప్రసాద్, సాంబశివరావు, రాజారావు, భీమ్ శంకర్, రామిరెడ్డి, చేదే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ పి. శ్రీజ.

కారేపల్లి,నవంబర్ 29,ప్రజా జ్యోతి:





రాబోవు తుపాను నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ సూచించారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగాసందర్శించారు.దీనికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.కొనుగోలుకు సంబంధించిన రసీదు పుస్తకాలను పరిశీలించారు.ఇంతవరకు జరిగిన ధాన్యం కొనుగోలు,చెల్లింపులపై ఆరా తీశారు.తుపాను ప్రభావంతో జిల్లాలో కూడా వర్షాలు పడే అవకాశం ఉందని,అందువల్ల రైతులు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలూ తీసుకొని, ధాన్యం తడవకుండా చూడాలని తెలిపారు. కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పరిశీలించి తేమశాతం ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మద్దతు ధరతో పాటు అదనపు బోనస్ రైతులకు అందేలా చూడాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. గ్రామాల్లో రైతులకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించేలా అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఐకెపి సిబ్బంది జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుతూ ఇప్పటివరకు రైతుల వద్ద నుండి 1000 క్వింటాళ్ళకు పైగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. సురేందర్, ఎంపీ ఓ .రవీంద్ర, ప్రసాద్,డీప్యూటీ తాసిల్దార్ లక్ష్మి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏవో బట్టు అశోక్, పంచాయతీ కార్యదర్శి నవీన్, సీసీలు పగడాల పుష్ప, అనిల్, చైతన్య, తదితరులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ( ఎంఎల్) న్యూడమోక్రసీకూసుమంచి సబ్ డివిజన్ కార్యదర్శి ఇరుగు వెంకన్న

– కామ్రేడ్ పూనెం రమేష్ అక్రమ అరెస్టును ఖండిస్తు ఐ ఎఫ్ టు యు కార్మిక వర్గం

**పాలేరు నవంబర్29 ప్రజా జ్యోతి**





సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అధ్వరంలో కూసుమంచిలో శుక్రవారం ర్యాలీ నీ ఉద్దేశించే ఐ వెంకన్న మాట్లాడుతూ సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం రమేష్ ను శుక్రవారం సాయంత్రం ఇల్లెందు మండలం ఎల్లాపురం సమీపంలో అరెస్టు చేసి సందర్భంగా ఆయన ఆదివాసి,పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న నాయకుడు. కామ్రేడ్ రమేష్ ఆదివాసి,గిరిజన, దళిత, పీడిత పేద ప్రజల పక్షాన పోరాడటంలో తప్పులేదు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ తెలంగాణ రాష్ట్రంలో నక్సలైట్ల కొత్త ఏర్పడినది వారు ఉంటే ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుంది న్యాయం కోసం పేదల పక్షాన పోరాడే నక్సలైట్లు కావాలని కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ అరెస్టులు చేయించటం మన రాష్ట్రంలో బూటక వెనుకౌంటర్లు జరగటం అప్ర ప్రజాస్వామ్యంగా యవారిస్తూనారి మాట్లాడే ప్రశ్న నిచ్చే గొంతులను నొక్కేయటం,అనారోగ్యంతో బాధపడుతున్నకామ్రేడ్ రమేష్ ను అరెస్టు చేయడం అక్రమం.ఆయనకు ఎలాంటి హాని తలపెట్టకుండా, అక్రమ కేసులు పెట్టడం సరైన కాదని వెంటనే వారిని విడుదల చేయాలని సిపిఐ(ఎం. ఎల్) న్యూ డెమోక్రసీ కూసుమంచే సబ్ డివిజన్ కమిటీ డిమాండ్ పార్టీ డిమాండ్ చేశారు. అనంతరం కూసుమంచి బస్టాండ్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మాతంగి రామస్వామి, చెరుకుపల్లి వీరయ్య, ఐ ఎఫ్ టు యు కార్మిక వర్గ గోపే రవి కనకం గోపాల్, కందుకూరి నాగన్న, గోపే అనిల్ సేవ వెంకటేశ్వర్లు ,సత్యం, రమేష్, ఉపేందర్, లింగ నాయక్ అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు ప్రజా విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-డిసెంబర్ 1న ఆదివారం ఖమ్మం రూరల్ టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో**

**-డిసెంబర్ 2న సోమవారం మధిరలోని రెడ్డి ఫంక్షన్ హాలులో**

**-కళాకారుడు అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమాలు**

**-ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

డిసెంబర్ 1, 2న రెండు రోజుల పాటు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా డిసెంబర్ 1న పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట చౌరస్తా వద్ద గల టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో, డిసెంబర్ 2న మధిరలోని రెడ్డి ఫంక్షన్ హాలులో అంతడుపుల



నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**పాలేరు నవంబర్29 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల పరిధిలోని జుజ్జులరావుపేట గ్రామంలో శుక్రవారంతెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంజూరు చేయించిన 40 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణ పనులను కుసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సిసి రోడ్లు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనతాల. నాగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పడిశాల మైసయ్య, యువజన యూత్ నాయకులు శేఖర్ రెడ్డి, కనతాల వీరన్న, జిలపల్లి ఉప్పయ్య, కోలకొండ పున్నయ్య, కోలకొండ వెంకటేశ్వర్లు, పురం ఉప్పయ్య, శ్రీరాముల సతీష్, అడ్లూరి రామస్వామి, వేముల కవి కుమార్, అడ్లూరి శ్రీను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మండల విద్యార్థులకు గణిత శాస్త్ర పరీక్ష



**కారేపల్లి, నవంబర్ 29, ప్రజాజ్యోతి:**

సింగరేణి మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి డి. జయరాజు ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు గణితం పై పట్టు సాధించేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులందరూ గణితం పై పట్టు సాధించి భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు వన సమారాధన విజయవంతం చేయండి



**కారేపల్లి, నవంబర్ 29, ప్రజా జ్యోతి**

: సింగరేణి మండల మున్నూరు కాపు కుల సంఘం ఆధ్వర్యంలో రేపు ఆదివారం నిర్వహించబడుతున్న వన సమారాధనకు ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గమిడి నరసింహారావు,ముత్యాల సురేష్ లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఇల్లెందు - ఖమ్మం ప్రధాన రహదారి ఊట్కూర్ స్టేజి సమీపంలో గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న మామిడి తోటలో వన సమారాధన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం వన సమారాధన నిర్వహించనున్న మామిడి తోటను సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల సంఘం నాయకులు వాకాటి సురేష్, పొట్లకాయల రమేష్,కప్పెర రంగారావు,తేళ్ల శ్రీనివాసరావు,ఇప్ప సత్యం, పొట్లకాయల వెంకటేశ్వర్లు, నూకల నగేష్,సిద్ధంశెట్టి నాగయ్య, నూకల శ్రీధర్, కావేటి రాములు,పగడాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఖమ్మం టౌన్ వ్యతిరేక పోరాట సమితి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



మాలమహానాడు హైదరాబాదులో డిసెంబర్ 1న ఆదివారం పెరేడ్ గ్రౌండ్లో జరుగు మాల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మతోన్మాదుల మనువాదులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మాలలు లేరని మాట్లాడుతున్నారు. అవాకులు చవాకులు పెడుతున్నారు.మతోన్మాదుల పార్టీల మద్దతు ఇచ్చి ఎవరు మనువాదులో గుర్తుంచుకోండి హైదరాబాద్లో జరుగు మాలల సింహగర్జనకు లక్షలాదిగా తరలిరావాలని హైదరాబాద్ నగరానికి దిగ్బంతం చేయాలని మాలల సత్తా ఏంటో చూపించాలని రాష్ట్ర కోచ్ చైర్మన్ మోటపోతుల బాబురావు, దామల సత్యం కోరారు ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్స్ తలారి రాధాకృష్ణ పేరం మల్లయ్య టౌన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల నరసింహారావు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి వీరబాబు కొట్టి నాని కాశిమల్ల వెంకటేశ్వర్లు ( మున్నాభాయ్ ) కొప్పులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరయ్యారు. రామన్నపేటలోని మామిడితోటలో జరిగిన విశ్వబ్రాహ్మణ కులస్తుల వనసమారధానలో పాల్గొన్నారు. ఖమ్మం నగరం ఖనాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ ను ప్రారంభించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని కిమ్స్ ఆసుపత్రిలో లో చికిత్స పొందుతున్న కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బొక్క ఇంద్రసేనా రెడ్డి ని పరామర్శించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన డా.కోట రాంబాబు



ప్రజా జ్యోతి మధిర

మధిర మున్సిపాలిటీ పరిధిలో బంజారా కాలనీ నందు ఓరుగంటి విజయ్ కుమార్, చిట్టి దంపతుల కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను కానుకగా అందించారు....

## ఐకెపి మహిళల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ప్రారంభం



ప్రజా జ్యోతి మధిర

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం సమీపంలోని వైరా నది వద్ద ఇసుకరించను ప్రారంభించడం జరిగింది, కార్యక్రమంలో మైనింగ్ ఏడి రావూరి సాయినాథ్, తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ బెజ్జంకి లక్ష్మీ భార్గవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ, చంపసాల రామకృష్ణ ఏపీఎం రాంబాబు, స్థానిక డోక్రా గ్రూపు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ అజయ్ కుమార్ సారాధ్యంలో బైక్ ర్యాలీ





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శుక్రవారం కేసీఆర్ దీక్షా దివాస్ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో బారి బైక్ ర్యాలీ నిర్వహించారు.తెలంగాణ తల్లి విగ్రహానికి పులాభిషేకం, అమరవీరుల స్థూపం వద్ద అమరరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ అనాడు 29 నవంబర్ 2009న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో చేపట్టిన దీక్షను బగ్నం చేసి దీక్ష చేయకుండా కేసీఆర్ ని అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించారు.కేసీఆర్ జైలులో ఉండగా కలవడానికి వెళ్లిన పువ్వాడ నాగేశ్వరరావు తో తెలంగాణ వచ్చేదాకా వెనక్కితగ్గేదే లేదని కేసీఆర్ అన్నారని తెలిపారు. కేసీఆర్ ని జిల్లా జైలు నుండి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ దీక్ష విరమించారని అబద్ధపు ప్రచారం చేసింది.కానీ కేసీఆర్ హాస్పిటల్ లోనే దీక్ష కొనసాగించారని అన్నారు.చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణ జాతిపిత అని అన్నారు.



# మాజీ ఎంపీటీసీ ఫులుగుజ్జు వెంకటేశ్వర్లు పరామర్శించిన

**– ఎమ్మెల్సీ తాత మధుసూదన్**

తిరుమలాయపాలెం, నవంబర్ 29, ప్రజా జ్యోతి :

తిరుమలయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు శుక్రవారం అకస్మాత్తుగా పక్షవాతానికి గురి కావడంతో వెంటనే ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పరికపల్లి చంద్రశేఖర్, ఉడుగుల శ్రీను, టిఆర్ఎస్ మండల యూత్ నాయకులు చామకూరి శరత్, ఆస్పత్రికి వెళ్లి



పరామర్శించారు.

# భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించండి...ఎంఎల్ఏ

సత్తుపల్లి నవంబర్29 ప్రజా జ్యోతి.

సింగరేణి,సీతారామ ప్రాజెక్టులో భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దయానంద్ శుక్రవారం,ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కిష్టారం సింగరేణి లో భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచాలని, రేజర్ల గ్రామంలో సింగరేణిలో కోల్పోయిన రైతులకు కొంతమందికి నష్ట పరిహారం అందలేదని, యాతాలకుంట గ్రామంలో సీతారామ ప్రాజెక్ట్ లో భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం రాలేదని,సుమారు 5 కోట్ల రూపాయలు రావాల్సి ఉందని, రైతులకు రావలసిన పరిహారాన్ని అందజేయాలని కోరారు. అదేవిధంగా సింగరేణిలో పలు సమస్యల గురించి ఆయనకు వివరించారు. రైతు సమస్యలు గురించి, కల్లూరు,సత్తుపల్లి ముస్లిం సోదరులు ఖబరస్తాన్ గురించి సమస్యలు ఉన్నాయని,వాటిని పూర్తిగా పరిష్కరించి నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

